ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్-ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 27వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 300 అపరాధ రుసుముతో వచ్చేనెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఎంసీఏ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 21వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ కోర్సుల మొదటి మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఎస్ఆర్టీ క్వార్టర్లలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 20: నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్టు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో కలిసి సనత్ నగర్ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ముందుగా బల్కంపేట ఫతేనగర్ ఫ్లైఓవర్ మార్గంలోని శ్మశానవాటిక సమీపంలో డీసీఎం వాహనాల పార్కింగ్‌సమస్యను ట్రాఫిక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే తలసాని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రద్దీ విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా డీసీఎం వాహనాల పార్టీలను వాహనాలు యజమానులే క్రమబద్ధీకరించుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ అవాంతరాలు తలెత్తకుండా సహకరించాలని సూచించారు. అనంతరం సనత్‌నగర్ ఎస్ఆర్టీ క్వాటర్స్‌లోని భగత్‌సింగ్ పార్క్ సమీపంలో రూ.20 లక్షల వ్యయంతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తలసాని స్థానిక కార్పొరేటర్ పనులను లక్ష్మిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భగత్‌సింగ్ పార్క్ చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యలు కూడా తలెత్తుతున్నాయన స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడే ఉన్న జలమండలి జయం హరిశంకర్‌కు వివరించారు. స్థానికులు కోరుతున్నట్టుగా ముందు మంచినీటి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఆ తర్వాతే రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. 2014లో తాను సనత్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాతే ఇక్కడి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని, నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కడా నిధుల లోటు లేకుండా చూశానని, వేలాది కోట్ల నిధులను వినియోగించి అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు ఎమ్మెల్యే తలసాని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న తనకు, నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసునని, వాటి పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, ఈఈ వెంకటేశ్వరరెడ్డి, ఏఎంహోహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యేకు పరామర్శ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 20: సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావుగౌడ్‌ను పలువురు నాయకులు పరామర్శించారు. సికింద్రాబాద్, మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో గురువారం మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ తదితరులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం ఏర్పాటు

సుల్తాన్ బజార్ ఫిబ్రవరి 20 : టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కె. ఆర్. రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం ముజీబ్ హుస్సేని ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కె ఆర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ..విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మొదటిసారి టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు తనను సెంట్రల్ ఫోరం అధ్యక్షుడిగా నియమించడం గర్వంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవికి నియమించినందుకు గాను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి తోపాటు కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

శివం రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

అంబర్‌పేట, ఫిబ్రవరి 20: ఎల్ఐసీలో క్లాస్ 3, 4 ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం వెంటనే రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శివం రోడ్డులోని ఎల్ఐసీ బ్రాంచి ఉద్యోగులు గంట పాటు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించారు. రెండు డిమాండ్లతో ఈ నెల 11వ తేదీన దేశంలోని అన్నిశాఖలు, కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఉద్యోగులంతా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు వేణుగోపాల్, బ్రహ్మానందగిరి మాట్లాడుతూ ఎల్ఐసీలో క్లాస్ 3, 4 ఉద్యోగాలకు దశాబ్దాలుగా రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని, మరోవైపు వేలాది ఉద్యోగులు సంస్థ నుంచి రిటైర్డ్ అవుతుండడంతో పాలసీదారులకు అందించవలసిన సేవల విషయంలో తీవ్ర ఒత్తిడి నెలకొంటున్నదన్నారు. రాబోయే రోజుల్లో ఇతర కార్మిక సంఘాలతో కలిసి మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

నలుగురు బాలురు అదృశ్యం

తేజ్‌నాథ్‌రెడ్డి | హర్షవర్ధన్ | నితీశ్‌చౌదరి | అజ్మత్

గోల్నాక, ఫిబ్రవరి 20: స్కూలుకని వెళ్లిన నలుగురు బాలురు అదృశ్యమైన సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్ర కారం ప్రేమ్‌నగర్‌కు చెందిన తేజ్ నాథ్‌రెడ్డి (13), నితీశ్‌చౌదరి (13), కే హర్ష వర్ధన్(13) మహమ్మద్ అజ్మత్ (13) వీరంతా ప్రేమ్‌నగర్ న్యూ చైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. కాగా గురువారం ఉదయం స్కూలుకు వెళ్తున్నామని ఇంట్లో చెప్పి వెళ్లిన ఒకే స్కూలుకు చెందిన నలుగురు బాలురు కనిపించకుండా పోయారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

జవహర్‌నగర్, ఫిబ్రవరి 20:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా ఉద్యమకారుల హామీలపై ఊసేఎత్తడం లేదని, వెంటనే హామీలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని కోరూతూ గురువారం సీఎంకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకాలకు 250గజాల ఇంటిస్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందజేయాలని పేర్కొన్నారు. ఉద్యమంలో పనిచేసి లబ్ధిపొందని వారికి సంస్కృతి సారథిలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

సమస్యల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్యం

హిమాయత్‌నగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నరసింహ

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 20: దేశంలో లౌకిక వ్యవస్థను నాశనం చేస్తూ మతోన్మాద రాజకీయాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ, నగర కార్యదర్శి ఎస్. ఛాయాదేవి విమర్శించారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో సీపీఐ నగర కౌన్సిల్ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాదం, కులవివక్ష, అణచివేత కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర నేత చందునాయక్, నగర సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, నేతలు ఎన్.శ్రీకాంత్, ఎండీ ఒమ రాఖాన్, వెంకటయ్య, శ్రీనివా స్, కిషన్, వెంకటయ్య, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

22న లక్ష్య కూచిపూడి రంగప్రవేశం


లక్ష్య రాచప్రోలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 20: తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల శిష్యురాలు లక్ష్య రాచప్రోలు కూడిపూడి రంగప్రవేశం త్రిష్ణ కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సాయంత్రం 6.45 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు ప్రొఫెసర్ ఇ.సుధారాణి, ఆర్.రవికుమార్ తెలిపారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన లక్ష్య ప్రస్తుతం ఇండోర్ ఐఐటీలో స్పేస్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్ చేస్తున్నారు. నాట్యంపై మక్కువతో తన 10వ ఏట త్రిష్ణ కూచిపూడి డ్యాన్స్ అకాడమీలో చేరి డా.అలేఖ్య పుంజూల శిష్కురాలుగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి జె.గీతారెడ్డి, ప్రత్యేక అతిథి ఐఏఎస్ హరిచందన, విశిష్ట అతిథి పద్మశ్రీ ప్రతిభాప్రహ్లాద్ హాజరవుతారని చెప్పారు. కళాప్రియులు పెద్ద ఎత్తున హాజరై ఆశీస్సులు అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వయం పాలన

కొండాపూర్, ఫిబ్రవరి 20 : డివిజన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవ అవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు


కారును తనిఖీ చేస్తున్న ఏసీపీ సంపత్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తదితరులు

కాచిగూడ, ఫిబ్రవరి 20: వాహనదారులకు అణుగుణంగా చేపడుతున్న చర్యలకు ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కాచిగూడలోని పలు ప్రాంతాల్లో త్రీ, ఫోర్ వీలర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, బ్లాక్ లేబుల్స్, అధిక సౌండ్ కలిగిన వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించి, కార్లలో అంటించిన బ్లాక్ స్టిక్కర్లు, సౌండ్ బాక్స్‌లను తొలగించారు. ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ వాహనాలకు పరిమితి మించి సౌండ్ ఉండరాదని పేర్కొన్నారు. నిబంధనలను పాటించని వాహనాలపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్, ఏ ఎస్ ఐ అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు

డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

దూరవిద్య డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యుయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ కోర్సుల సప్లమెంటరీ పరీక్ష ఫలితాల రివాల్యుయేషన్కు ఒక్కో పేపర్కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రం నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను దళిత చైతన్య సంఘం రాష్ట్ర ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్కుమార్ నేతృత్వంలో సికింద్రాబాద్లో జరిగిన కార్యక్రమంలో కలిసి తమ సమస్యలను వివరించారు.
– బేగంపేట్, ఫిబ్రవరి 20:

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బోయిన్‌పల్లి విద్యార్థులు

ఒకే పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

బొల్లారం, ఫిబ్రవరి 20: హైదరాబాద్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలకు అండర్ 14 విభాగంలో బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇందులో సబ్ జూనియర్ కేటగిరిలో ఒకే పాఠశాల నుంచి తులసి, మంగాయమ్మ, విజయలక్ష్మి, లోహిత, వాసిని, దివ్య 6 మంది విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల బీఆర్ఎస్ నాయకుడు టింకుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా కిట్లను అందజేశారు. వికారాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బోయిన్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడాకారులు తమ ప్రతిభ కనబరిచి గెలవాలని వారిలో ప్రోత్సాహాన్ని నింపారు. విద్యార్థినులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించేందుకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి పిల్లలకు చదువు తో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యం అని, క్రీడల నైపుణ్యం కోసం పిల్లలకు పూర్తి సహకారం అందేస్తామని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ లీల విద్యార్థులకు మనోధైర్యం నింపి, కబడ్డీ ఆటలో అనుసరించాల్సిన వ్యూహాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆస్తానా పార్కులో పేరుకు పోయిన వ్యర్థాలు

పార్కులో పేరుకు పోయిన చెట్లకొమ్మలు, చెత్తాచెదారం

ముషీరాబాద్, ఫిబ్రవరి 20: అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ ఆస్తానా పార్కులో చెత్త, చెదారం పేరుకుపోవడంతో పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పక్షం రోజుల క్రితం చెట్ల కొమ్మలు తొలగించిన అధికారులు వాటిని సకాలంలో తొలగించకపోవడంతో స్థానికులు పడవేస్తున్న చెత్తతో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. పిల్లలు ఆడుకునే ఈ పార్కు ప్రస్తుతం కాలు మోపలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పార్కులోని ఆట స్థలంలో పేరుకుపోయిన చెట్ల కొమ్మలు, చెత్తతో కూడిన వ్యర్థాలను తక్షణమే తొలగించాలని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాయకుడు శ్రీనివాస్ కోరారు.

గంజాయి సేవిస్తున్న యువతి సహా ఐదుగురి అరెస్ట్

మాదాపూర్, ఫిబ్రవరి 20: మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం గంజాయి సేవిస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ వివరాల ప్రకారం మాదాపూర్ చందానాయక్‌తండా జీఆర్సీ రెసిడెన్సీలో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందింది. పోలీసులు మధ్యాహ్నం దాడిచేసి పెంట్‌హౌస్‌లో వెంకటేశ్, విజయరెడ్డి, రాహుల్, శివకుమార్‌తో పాటు యువతిని అదుపులోకి తీసుకున్నారు. వారికి పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు తేలింది. ఇంటి యజమాని రామచంద్రారెడ్డి మత్తుపదార్థాలు విక్రయించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. పట్టుబడిన వారిలో ముగ్గురు ఉద్యోగం కోసం వెతుకుతుండగా, ఒకరు ఐటీ ఉద్యోగి, మరొకరు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 20: టీఎస్ఎస్‌డీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ సీసీ షరాఫ్, నెహ్రూనగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం (నేడు) విద్యుత్ పరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు సీసీ షరాఫ్, నెహ్రూనగర్ ఫీడర్ల పరిధిలో కాచిగూడ రిజర్వేషన్ కౌంటర్, జైన్ మందిర్, డీ మార్ట్, కుమార్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

వైద్య విద్య బోధనలో ఆధునిక పద్ధతులను అవలంబించాలి

బన్సీలాల్ పేట్ ఫిబ్రవరి 20: వైద్య విద్య బోధనలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని, అందుకోసం అధ్యాపకులు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర అన్నారు. గురువారం గాంధీ మెడికల్ కళాశాలలోని రీజినల్ ట్రైనింస్‌సెంటర్ లో ఏర్పాటు చేసిన బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారితో కలిసి ప్రారంభించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు తెలంగాణలోని 60 మెడికల్ కళాశాలలను మూడు రిజన్లుగా విభజించారని, గాంధీ మెడికల్ కళాశాల కూడా ముందు నుండే రీజనల్ కేంద్రంగా ఉన్నదని, తమ పరిధిలో ఉన్న 26 వైద్య కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో తాము ఈ శిక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు కేవలం మార్కులు మాత్రమే ప్రామాణికం కాకుండా వారి కమ్యూనికేషన్స్ కూడా మెరుగుపరచడానికి నూతన బోధన పద్ధతులు ఎంత ఉపయోగపడతాయి అని ఆమె చెప్పారు. ఈ అంశంపై మూడు రోజులపాటు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో రీజనల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ కిరణ్ కుమార్ మాదల, కో కన్వీనర్ డాక్టర్ సుబోద్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవి శేఖర రావు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
Prl. SENIOR CIVIL JUDGE,
MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT : MEDCHAL

I.A.No.78 OF 2023
IN
O.S.No.10 OF 2023

BETWEEN:
Ch. Raju Yadav ....Plaintiff
AND
Rasala Narsimha Balaraj and others
...Defendants

3. Smt. Vijaya Deshpande
W/o. Sri. Vijay Mohan Deshpande,
Aged about 68 Yrs, Occ; Household,
R/o. H.No. 3-2-345, Kachiguda, Hyderabad.

5. Sri Vanga Krishna S/o. Vanga Saianna,
Aged about 60 Yrs, Occ: Business,
R/o. H.No. 6-7-59/19, Bansilapet, Hyderabad.

10. V. Satyanarayana Rao, S/o. V. Srinivas Rao,
Aged about 81 Yrs, Occ: Household,
R/o. Plot No. 39, Vijaya Nagar Colony, Picket,
Sec-bad. ...Defendants No. 3, 5 and 10

NOTICE

Please take notice that the above said Hon'ble Court has directed to issue notice to you to appear before the said Hon'ble Court vide in O.S.No. 10 of 2023 and in I.A No. 78 of 2023 on the file of Prl. Senior Civil Judge court at Medchal, the plaintiff is filed the suit for the relief to declaration to declare the plaintiff as absolute owner and possessor of suit schedule property and also perpetual Injunction and other reliefs and case is posted to 25-02-2025 for your appearance, make it convenient to appear on the said dated at 10:30 am either in person or through your counsel failing which the matter will be decided in your absence and you will become exparte from the court proceedings.
Hence, be present before the said Hon'ble Court on 25-02-2025 in person or through your Counsel by 10:30 A.M without fail.

// BY ORDER OF HON'BLE COURT//
Sd/- M/s. BURMA CHAKRAPANI
(E.No. TS/112/1992)
BANTU ANIL, ADVOCATES
G-1, Sai Datta Apartment,
Central Park, Kompally Municipality,
Gandimaissama-Dundigal Mandal,
Medchal-Malkajgiri District. Ph: 9848068958.